విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181,
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | గురువారం 25 జులై 2024 | పేజీలు : 4 వెల : రూ.2




## జలాధివాసంలోకి కొత్తపల్లి సంగమేశ్వరాలయం..



**మన వార్త** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని శ్రీశైలం జలాశయం వెనుక జలాల ప్రాంతంలో ఉన్న ప్రాచీన సంగమేశ్వరాలయం వద్ద నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది.మంగళవారం సాయంత్రానికి గర్భాలయంలో నాలుగు అడుగుల మేర కృష్ణా జలాలు చేరాయి. దీంతో సంగమేశ్వరుడి వేపదారు శివలింగం జలాధివాసంలోకి చేరింది. అంతకుముందు ఆలయ పురోహితుడు రఘురామశర్మ సంగమేశ్వరుడికి జలాధివాస పూజలు చేశారు. సాయంత్రానికి శ్రీశైల జలాశయంలో నీటిమట్టం 842.40 అడుగులకు చేరడంతో గర్భాలయంలో నాలుగు అడుగుల మేర నీరు చేరింది. బుధవారం ఉదయానికి ఆలయంలోకి ఏడడుగుల మేర నీరు చేరే అవకాశముంది. జలాశయంలో పూర్తిస్థాయిలో నీరు చేరితే ఆలయం పూర్తిగా జలాధివాసంలోకి వెళుతుంది.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై
# కీలక ప్రకటన



తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణ మండలి సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్సీ లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని కారణంగా చాలా మంది పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించుకుందని స్పష్టం చేశారు. రేషన్, ఆరోగ్య శ్రీ పథకాలకు వేర్వేరు కార్డులు ఇష్యూ చేయబోతున్నామని ప్రకటించారు. రేషన్ కార్డుల రేషన్ కోసం మాత్రమే ఉపయోగపడతాయని, ఆరోగ్య శ్రీ కార్డులకు రేషన్ కార్డులకు లింక్ లేదని తెలిపారు. అలాగే రేషన్ కార్డులకు, ఆరోగ్య శ్రీ కార్డులకు కొత్తగా క్రైటీరియా ఏర్పాటు చేసి వాటిని ఇవ్వబోతున్నామని. ఈ క్రైటీరియా కోసం త్వరలో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని, అందరి సలహాలు సూచనలు తీసుకొని పేదలకు మాత్రమే దక్కేలా మంత్రి ఉపసంఘంలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఇక కేంద్రం తెలంగాణలో 54 లక్షల మందిని బీపీఎల్ కుటుంబాల కింద చూస్తుందని, మరో 35 లక్షల పైచిలుకు మందిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, తెలంగాణలో ప్రస్తుతం 89 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని సమాచారం ఇచ్చారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు ఏ ఫార్మాట్ లో దరఖాస్తులు తీసుకోవాలి అనేది క్యాబినేట్ లో నిర్ణయం తీసుకోబోతున్నామని, క్యాబినేట్ నిర్ణయించిన ఫార్మాట్ ప్రకారం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

## హరీష్ రావుకి రేవంత్ రెడ్డి కౌంటర్




**మన వార్త** అసెంబ్లీలో ఆర్టీసీ అంశంపై హాట్ హాట్ గా డిస్కషన్ జరిగింది. కార్మికుల యూనియన్ పునరుద్ధరణ, పీఆర్సీ బకాయిలు, ఆర్టీసీలో ఖాళీలపై మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు.అయితే సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతుండగా బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం చెప్పారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కల్గజేసుకుని... కార్మికుల పట్ల పోరాడే కమ్యూనిస్టులకు మైక్ ఇస్తే తప్పేంటి? అని ప్రశ్నించారు. సాంబశివరావుకు మైక్ ఇస్తే తప్పేంటన్నారు.ఆర్టీసీని అన్ని విధాలుగా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి.ఆర్టీసీ కార్మికులు 50 రోజులు సమ్మె చేసినప్పుడు బీఆర్ఎస్ నేతలకు సోయి లేదా? అని ప్రశ్నించారు సీఎం రేవంత్. ఎన్నికల ముందు ఆదరబాదరగా ప్రభుత్వంలో విలీనం చేశారని మండిపడ్డారు. హరీశ్ రావు 2014 నుంచి మంత్రిగా పనిచేశారని తెలిపారు. స్పీకర్ మీద నిందలు వేయం తగదన్నారు. కార్మిక సంఘాలను రద్దు చేసిందే బీఆర్ఎస్ అని చెప్పారు. హరీశ్ రావు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కార్మిక సంఘాలు దీక్షలు చేసినప్పుడు బీఆర్ఎస్ వివక్ష చూపిందన్నారు. ఆనాడు ఆర్టీసీ గౌరవ అద్యక్షుడు హరీశ్ రావేనని చెప్పారు.

## తెలంగాణ ప్రజలకు శుభవార్త




**మన వార్త** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న గృహా జ్యోతి స్కీమ్ (200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్)కు అర్హత ఉండి కూడా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇవాళ మండలిలో ఆయన మాట్లాడుతూ.. గృహా జ్యోతి స్కీమ్‌కు అర్హత కలిగిన వారు గతంలో దరఖాస్తు చేసుకోకపోతే గ్రామీణ ప్రాంతాల్లోని వారు సమీప మండల కార్యాలయాల్లో, పట్టణాల్లో ఉన్నవారు డివిజన్ ఆఫీసుల్లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇది నిరంతరంగా జరిగే కార్యక్రమమని.. అప్లై చేసుకోని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.200 యూనిట్ల లోపు విద్యుత్ ఏ కుటుంబం వాడుకున్నా వారికి జీరో బిల్లులు ఇవ్వడంలో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. గృహా జ్యోతి స్కీమ్ లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయలేదని, గ్రామ సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. అలా వచ్చిన దరఖాస్తులను వడబోసి అర్హత కలిగిన వారందరికీ జీరో విద్యుత్ బిల్లులు అందిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## కొలెస్ట్రాల్ కరిగించేందుకు
### ఈ టిప్స్ ఖచ్చితంగా పాటించండి?



**మన వార్త** కొలెస్ట్రాల్ ను అదుపులో ఉంచుకుంటే కాలేయం, గుండెకు సంబంధించిన జబ్బులు రావు. ఊబకాయం వంటి సమస్యలు కూడా ఈజీగా అదుపులో ఉంటాయి. ఒకవేళ శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువ ఉందని తెలిస్తే ఇప్పుడు చెప్పే చిట్కాలు పాటించడం ద్వారా దాన్ని చాలా ఈజీగా తగ్గించుకోవచ్చు. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.ఏమాత్రం దీర్ఘకాలిక అనారోగ్యాలు అయినా లేక అధిక బరువు, ఊబకాయం ఇంకా కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం వంటి సమస్యలు ఉన్నా రెగ్యులర్ గా డాక్టర్ ను కలిసి హెల్త్ చెకప్ చేయించుకుంటే మంచిది.ధూమపానం, మద్యపానం కొలెస్ట్రాల్ స్థాయిలను ఈజీగా పెంచుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే వీటిని ఖచ్చితంగా మానేయాలి.ఇక అధిక బరువు ఉన్నవారిలో కొలెస్ట్రాల్ స్థాయి కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి బరువును ఖచ్చితంగా నియంత్రణలో ఉంచుకోవాలి. కొలెస్ట్రాల్ కరిగించేందుకు ఈ టిప్స్ ఖచ్చితంగా పాటించండి. ఆరోగ్యకరమైన ఆహారం ఖచ్చితంగా తీసుకోవాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. తీసుకునే ఆహారంలో కేలరీలు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఇంకా అనారోగ్యకరమైన కొవ్వుల మీద ఖచ్చితంగా దృష్టి పెట్టాలి.వ్యాయామం అనేది శరీరాన్ని ఫిట్ గా ఉంచడంలో, శరీరంలో కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో చాలా బాగా సహాయపడుతుంది. ప్రతి రోజూ కనీసం అరగంట నుండి గంట సేపు వ్యాయామం ఖచ్చితంగా వ్యాయామం చేయాలి.కొలెస్ట్రాల్ తగ్గించుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం అనేది చాలా అవసరం. ఇది చాలా బాగా సహాయపడుతుంది. ఓట్ మీల్, చిక్కుళ్లు, యాపిల్ ఇంకా బెర్రీస్ వంటి ఫైబర్ రిచ్ ఫుడ్స్ ఖచ్చితంగా తీసుకోవాలి. ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు కూడా ఖచ్చితంగా తినాలి. కొలెస్ట్రాల్ కరిగించేందుకు ఈ టిప్స్ ఖచ్చితంగా పాటించండి.ఇవి కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో చాలా బాగా సహాయపడతాయి.కాబట్టి ఖచ్చితంగా వీటిని పాటించండి. ఎల్లప్పుడూ కూడా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండండి.

# చైనా నుంచి ముప్పు ....
## సరిహద్దు గ్రామాలపై కేంద్రం నజర్...!

**మన వార్త** దేశ రక్షణలో సరిహద్దు గ్రామాలు ఎంతో కీలకంగా వ్యవహరిస్తాయి. అయితే, చొరబాట్లు, అక్రమ రవాణాకు ఆస్కారమున్న ఆ ప్రాంతాల్లో అభివృద్ధి అంతంతమాత్రమే అని చెప్పవచ్చు.ముఖ్యంగా చైనా నుంచి ముప్పు పొంచివున్న వేళ కేంద్ర ప్రభుత్వం వాటిపై దృష్టి సారించింది. డ్రాగన్‌తో సరిహద్దు ఉన్న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, లద్దాఖ్‌లలోని వందల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం తాజా బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించింది.సరిహద్దు గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం 'వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రామ్' (వీవీపీ ) పేరుతో ఫిబ్రవరి 23, 2023న కేంద్ర ప్రభుత్వం ఓ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆ గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, తద్వారా వలసలను తగ్గించే ఉద్దేశంతో కేంద్రహోంశాఖ ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగా 2022-23, 2025-26 మధ్యకాలంలో దాదాపు రూ.4800కోట్లు ఖర్చు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. ఈ క్రమంలో తాజా బడ్జెట్‌లో రూ.1050 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.కీలకమైన సరిహద్దు గ్రామాల్లో ఉపాధి అవకాశాల విస్తరణకు 600 ప్రాజెక్టులను చేపడతామని కేంద్రం పేర్కొంది. ఇందులో భాగంగా వ్యవసాయం, ఉద్యానవనం, ఔషధ మొక్కల పెంపకం, పర్యటక రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, గృహ నిర్మాణం, అతిథి గృహాల నిర్వహణకు ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, టెలివిజన్, టెలికాం కనెక్టివిటీ రంగాల్లో అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికవ్యవస్థలో స్థానికులను భాగస్వామ్యం చేసే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు ఉపక్రమించింది.వీవీపీ ప్రాజెక్టులో ప్రస్తుతం 136 సరహద్దు గ్రామాల అనుసంధానం కోసం రూ.2420 కోట్లతో చేపట్టిన 113 రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. డిసెంబర్ నాటికి ఇక్కడ మొబైల్ 4జీ కనెక్టివిటీని అందులోబాటులోకి తెచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక శద్ధ పెట్టిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై జులై 13న ఉన్నత స్థాయి సమీక్ష కూడా నిర్వహించారు.



# రైతు రుణమాఫీ తో రైతుల కళ్ళలో ఆనందం



**-జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనాపూర్ బక్కప్ప**


**సదాశివపేట జూలై 24 మన వార్త.** సదాశివపేట మండలంలోని కోనాపూర్ గ్రామంలో రైతు రుణమాఫీతో రైతుల కళ్ళలో ఆనందం కలిగింది బుధవారం ఉదయం గ్రామ పంచాయతీ దగ్గర రేవంత్ రెడ్డి చిత్ర పటానికి రైతులు అందరూ కలిసి పాల అభిషేకం చేయడం జరిగింది,జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనాపూర్ బక్కప్ప మాట్లాడుతూ ప్రభుత్వం మా గ్రామానికి 50 లక్షల రూపాయల రైతుల రుణమాఫీ చేయడం హర్షించ దగ్గ విషయం అన్నారు,ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్ది కాలంలోనే ఇచ్చిన మాట తప్పకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి చేయడం వల్ల రాష్ట్రంలో ఉన్న రైతుల కుటుంబాలలో సంతోషం కలిగిందన్నారు,ఇచ్చిన మాట ప్రకారం మరి కొన్ని రోజుల్లో విడతల వారిగా ప్రతి ఒక్కరీ రైతు రుణమాఫీ చేసి,మళ్ళీ తిరుగు రుణాలు ఇచ్చే దిశగా అడుగులు వేస్తోంది,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని మరొక్కమారు నిరూపణ అయ్యిందని ప్రజానీకం సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు కాంగ్రెస్ వాళ్లు మాత్రమే అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దశరథ్,మార్కెట్ కమిటీ నాయకులు శివకుమార్, మాజీ సర్పంచ్ అబిడ్,మాక్బూల్,గోప్లరాం వీరన్న,జగదీశ్వర్ మణయ్య, వీరన్న,రాజు,అంజన్న, కృష్ణ,శివరాములు ఇతర కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు




**జహీరాబాద్, జులై 24 ( మన వార్త ప్రతినిధి):** అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని పిడి ఎస్ యు జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు ఏలీయా అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్పులను విడుదల చేయాలని పిడీ ఎస్ యు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న సమయంలో ఉదయం 6 గంటలకు బస్టాండ్ వద్ద అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. విధ్యా రంగానికి 30 శాతం కంటే అధిక నిధులు కేటాయించా లని, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8 వేల కోట్ల రూపాయల బకాయిలను, విడుదల చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశ భవిష్యత్తు నిర్మాణానికి విద్యారంగం నుండే మేధావులను సృష్టించ వలసి ఉంటుందని, కానీ పాలక ప్రభుత్వాలు విద్యారంగాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరితే అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదనీ అన్నారు. నీట్ పరీక్షలు రాష్ట్రాలు నిర్వహించేలా, అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, నీట్ పరీక్షల్లో జరిగిన అవక తవకలపై సమగ్ర విచారణ చేపట్టే విధంగా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవాలని అన్నారు. అరెస్టు అయినా వారిలో పిడిఎస్ యు నాయకులు భాస్కర్, అల్గోల్ ఆకాష్, శ్రీధర్ ఉన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు 13వ వర్ధంతి..



**జమ్మికుంట, జూలై 24( మన వార్త ప్రతినిధి):** రాజకీయ దురంధరుడు,స్నేహశీలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు ఆశలను కొనసాగించడమే తన లక్ష్యమని,వారసత్వంగా వచ్చిన ప్రజల ప్రేమాభిమానలు పొంది వారికి సేవ చేస్తాననీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు,మానకొండూర్ మాజీ శాసన సభ్యుడు ఆరేపల్లి మోహన్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## కల్వకుంట్ల మాజీ మంత్రివర్యులు తారక రామారావు జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట జులై 24జూలై 24 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిరిసిల్ల నియోజన వర్గం శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలలో ఏర్పాటుచేసిన ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ కొండూరి రవీందర్రావు ఆధ్వర్యంలో కేట్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్మించటం జరిగింది అనంతరం గోరంటాల సాయిబాబు గుళ్లో ప్రత్యేక పూజలు చేశారు పాపగారి వెంకటస్వామి గౌడ్ రాజు ఎగదండిస్వామి పిట్ల శ్రీమతి సత్యవ్వ కూర సురేష్ చిట్టింపల్లి రాజు నారాయణరావు వెంకట్ యాదవ్ లింగం యాదవ్ దేవేందర్ టిఆర్ఎస్ సభ్యులు అందరూ పాల్గొన్నారు

## కల్వకుంట్ల మాజీ మంత్రివర్యులు తారక రామారావు జన్మదినంవేడుకలు



**గంభీరావుపేట జూలై 24 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలం దమనపేటలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేణు ఆధ్వర్యంలో కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు సందర్భంగా , మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంత రెడ్డి వి రాజిరెడ్డి మోహన్ రెడ్డి అన్నం శేఖర్ మంగళ స్వామి రాజిరెడ్డి ఎల్లవ్వ భాస్కర్ కృష్ణారెడ్డి టిఆర్ఎస్ సభ్యులు పాల్గొన్నారు

## అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్ విజయ్ భాస్కర్



**అక్కన్నపేట జూలై 24 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**

అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ఈరోజు పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్. విజయభాస్కర్, ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్ధాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

# నేడే ఉద్యోగ మేళ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు




**సంగారెడ్డి జూలై 24 మన వార్త** సంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు తెలియజేయునది ఏమనగా తేదీ 25 07 2024 గురువారం నాడు ఉదయం 10:30 గంటలకు పాత డిఆర్డిఏ కార్యాలయం బైపాస్ రోడ్డు సంగారెడ్డి నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సేర్ ఈ జి యం యం వారి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు రెండు ప్రైవేట్ కంపెనీలో పనిచేయుటకు గాను ఉద్యోగ మేళ నిర్వహించడం జరుగుతుంది అట్టి వివరాలు తెలుపనైనది వరుణ్ మోటార్స్ ఖాళీల సంఖ్య 260 టెక్నీషియన్ సెల్ఫ్ ఎగ్జిక్యూటివ్ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ సర్వీస్, విద్య అర్హత ఇంటర్ మరియు డిగ్రీ ఐటిఐ బీటెక్ ఎంబీఏ డిప్లమా నెలసరి వేతనం 12000/– నుండి 16000 మరియు ఇన్సెంటివ్ వయసు 18 సంవత్సరాల నుండి 24 సంవత్సరాల వరకు ఈ యొక్క ఖాళీలు హైదరాబాద్ నందు కలవు సదాశివపేట లోని పెబ్బ పెన్నార్ ఖాళీల సంఖ్య 40 టెక్నీషియన్ టాక్క్ వెల్డర్ ఐటిఐ ఫిట్టర్ వెల్డర్ నెలసరి వేతనం12.000/- వయస్సు 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల వరకు కావున పై ఉద్యోగమేలకు ఇంటర్ ఏదైనా డిగ్రీ చదువు పూర్తి చేసిన 18 నుండి 28 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి యువకులు తేదీ 25 07 2024 రోజు గురువారం ఉదయం 10:30 గంటలకు పాత డిఆర్డిఏ కార్యాలయం బైపాస్ రోడ్డు సంగారెడ్డి నందు ఇంటర్వ్యూలకు సంబంధిత విద్యా అర్హత సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు రేషన్ కార్డ్ జిరాక్స్ పాస్ ఫోటో సైజు ఫోటోలతో హాజరు కాగలరు నిరుద్యోగ యువతీ యువకులు అందరూ ఉపయోగించుకోవాలని కోరడమైనది జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సేర్ సంగారెడ్డి జిల్లా వారు తెలుపునైనది

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి..



**-రిటైర్డ్ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్.**

**జమ్మికుంట జూలై 24( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ ఆల్ పెన్సనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (తాప్రా) జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగె చంద్రయ్య అధ్యక్షతన పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తాప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ పాల్గోని మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న డీ ఏ లను వెంటనే ప్రకటించి నూతన పీ ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదే విధంగా పెన్షనర్స్ ఇ హెచ్ ఎస్ స్కీం ను అమలు పరుస్తూ ప్రతి జిల్లాకు రెండు అరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి, కమ్యూటేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరాలకు కుదించాలని కోరారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కొరకు పెన్షనర్స్ జేఏసీ హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 30 న నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి పెన్సనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని పిలునిచ్చారు. ఈ సమావేశం లో ప్రధాన కార్యదర్శి కట్టా నాగభూషణ చారి, ఉపాధ్యక్షులు బొంగొని వెంకటయ్య, మునీరోద్దీన్, రామస్వామి, హుజురాబాద్ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి, కోశాధికారి మండల వీరస్వామి, జమ్మికుంట గౌరవ అధ్యక్షులు శీలం మల్లేశం, గాజె గంగయ్య, రహీం, సారభద్ర స్వామి, కాంతయ్య, జె. దేవయ్య,హసన్, వి. రామ బ్రహ్మం,లక్ష్మయ్య, బిట్టు సమ్మయ్య, రవీంద్రా చారి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి బిర్యానీ పాయింట్ లో తనిఖీ..




**జమ్మికుంట, జూలై 24( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని హెూటళ్లను మరొకసారి విస్తృతంగా తనిఖీ చేయనున్నట్టు ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత తెలిపారు.కరీంనగర్ జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత జమ్మికుంట పట్టణంలోనీ ఆర్ టి బిర్యానీ పాయింట్ లో బుధవారం తనిఖీలు చేశారు. సదరు హెూటల్ లో బిర్యాని పై ఫిర్యాదు రాగా జమ్మికుంటలోని బిర్యాని పాయింట్ ను తనిఖీ చేసి శాంపిల్స్ ను సేకరించినట్లు ఫుడ్ ఇన్ స్పెక్టర్ వెల్లడించారు. ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు శాంపిల్స్ ను టెస్టింగ్ కోసం హైదరాబాద్ కు ల్యాబ్ కు పంపించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ల్యాబ్ రిపోర్ట్ 25 రోజుల్లో వస్తాయని చెప్పారు. ఫుడ్ ఇన్ స్పెక్టర్ వచ్చిన విషయం తెలుసుకొని పట్టణంలోని పలు హెూటళ్లను నిర్వాహకులు మూసివేశారు. మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకొని మరోసారి హెూటళ్లను విస్తృతంగా తనిఖీ చేయనున్నట్లు ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత స్పష్టం చేశారు.

# సోమవారం మార్కెట్లో నిర్మాణానికి ఒక చట్టం?



**అమీన్పూర్ జూలై 24 (మన వార్త ):** బీరంగూడ తిరుమల హాస్పిటల్ సమీపంలో ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని స్థానిక మున్సిపల్,రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నేలమట్టం చేశారు ఈ విషయంలో స్పందించిన సామాజికవేత్త న్యాయవాది రవికృష్ణ మాట్లాడుతూ 765 సర్వే నెంబరు గల శంభునికుంట చెరువు శిఖంలో బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మిస్తూ 706 సర్వే నంబర్ గల భూమిలో కడుతున్నామని చెబుతున్న వాణిజ్య భవన నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు, సర్వే నెంబర్ల విషయాన్ని పక్కన పెడితే శంభునికుంట శిఖంలో వెలసిన బహుళ అంతస్తుల భవనానికి అనుమతులు లేవని ఒకవేళ 706 సర్వేనెంబర్ అయితే మున్సిపాలిటీ లేదా హెచ్ఎండిఏ ఆ బిల్డింగ్ ను కూలగొట్టాలని అది 765 సర్వే నంబరు గల భూమిలో ఉంటే రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కులగొట్టాలని ఆ నిర్మాణాన్ని ఎప్పుడు తొలగిస్తారంటూ ప్రశ్నించారు, ఆ నిర్మాణానికి సంబంధించి హైకోర్టుకు సిడిఎంఏ చేసిన అపిల్ పై నిర్ణయం తీసుకునే వరకు స్టేటస్కో మాత్రమే ఇచ్చిందని స్టేటస్కో ఉండగానే ఎటువంటి అనుమతులు లేని బిల్డింగ్ ని పూర్తిగా కట్టేశారని ఇప్పుడు ఒక రెస్టారెంట్ కు అద్దెకు కూడా ఇచ్చారని చర్యలు తీసుకునే విషయంలో సంబంధిత అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు అంటూ అడ్వకేట్ రవికృష్ణ ప్రశ్నించారు.




## బిజెపి బడే భాయ్ మరియు కాంగ్రెస్ చోటేభాయ్ తీరు వలన గరీబ్ రాష్ట్రంగ తెలంగాణ



**-కాంగ్రెస్ బిజెపి ఇద్దరు ఒకటే**

**-గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి-**

**గజ్వేల్ జులై 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గజ్వేల్ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నిన్న కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర అనే పదం లేకుండా చూడడం హేయమైన చర్యగా సిగ్గుచేటుగా తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ పై మండిపడ్డారు, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ఎనిమిది మంది బిజెపి ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు కండ్లు లేని కబోదుల్లాగా, చెవులు లేని అవిటి వారిగా బడ్జెట్ను మౌనంగా వింటూ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను ప్రశ్నించడం పోయి కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కారుకు తాకట్టు పెట్టారని మండిపడ్డారు, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఓట్లతో గెలిచి కనీసం పార్లమెంట్ ఎదుట ధర్నా చేయలేని సోమరులుగా తెలంగాణ ఎంపీలు మారారు అన్ని ఎద్దేవా చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధ పరిపాలన వలన రోజురోజుకు తెలంగాణ రాష్ట్రం ఇవాళ తీస్తుందని వంటేరు ప్రతాపరెడ్డి మండి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు, రైతులకు ఇప్పటివరకు రైతుబంధు కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల కోట్ల వరకు పెండింగ్లో ఉందన్నారు, జూన్ నెలలో ఇవ్వవలసిన రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు రైతులు నార్మల్ వేసుకొని జూన్ నెలలో ఇవ్వవలసిన రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు రైతులు నార్మల్ జూన్ నెలలో ఇవ్వవలసిన రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు నారుమట్లు వేసుకుని పెట్టుబడుల కోసం రైతుబంధు కోసం ఎదురుచూస్తున్నారన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక న్యాయ పైసలు కూడా రైతు భరోసా కింద రైతుల ఖాతాలో జమ చేయలేదన్నారు కేవలం 6800 కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేసి చేతులను దులిపేసుకుందున్నారు, ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు ఆలోచించి కెసిఆర్ వెంటే ఉండాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసి పంగమల్లేశం, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, జగదేపూర్ మండలాధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు అత్తిలి శ్రీనివాస్, గుంటుకు రాజు, కిషన్ రెడ్డి, సర్పంచులు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హజ్జోస్ కమిటీ హజ్ హౌస్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్, కిరణ్ గౌడ్, కొత్త కవితా శ్రీనివాస్ రెడ్డి, ఇక్బాల్, నర్సింగారావు, గోడుగు స్వామి, రఘుపతి రెడ్డి, అహ్మద్, పాల రమేష్ గౌడ్, ఆంజనేయులు, బింగి మల్లేశం, అబ్దుల్, రాజు తదితరులున్నారు

## కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ బీహార్ కే పెద్దపీట తెలంగాణ గురించి మాట్లాడిన బిజెపి ఎంపీలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 24 (మన వార్త ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం బీహార్ కు మరియు ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే బడ్జెట్ ప్రవేశపెట్టిందని 2029 లో అప్పుడు దేశం మొత్తం ప్రవేశపెడతారని అప్పుడు దాకా వికసిత్ ఆంధ్ర ప్రదేశ్. వికసిత్ బీహార్ ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కార్యదర్శి పసుపులేటి వీరబాబు అన్నారు. తెలంగాణకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని ఇందులో ఆశ్చర్యం ఏం లేదన్నారు ఎందుకంటే ఇక్కడున్న ఎంపీలు ఎవరు కూడా అసలు తెలంగాణ బడ్జెట్ గురించి గురించి వాళ్లు అడగరు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ఇప్పటికీ మోడీ గారిని కలిసిన .కనీసం కనికరం లేకుండా ఒక రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ఒక రూపాయి ఇవ్వకపోయినా రైతు రుణమాఫీ రైతు బంధు అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని ఇది రేవంత్ రెడ్డి గారి యొక్క కృషి వల్ల సాధ్యమైతుందని అన్నారు. రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వ నిరసనకు రోజులలో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఇప్పటికైనా తెలంగాణకు మంచి బడ్జెట్ కేటాయించాలని అన్నారు.

## పోచమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ, జూలై 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో శ్రీ రేణుక మాత గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన, శ్రీ బద్ధి పోచమ్మ బోనాల వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు అధ్యక్షులు పొన్నం రవిచంద్ర గౌడ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, పొన్నం శ్రీధర్ గౌడ్, నారాయణ గౌడ్, మురళీ గౌడ్, రాము గౌడ్,మధుసూదన్ గౌడ్ తదితరులు.

## కె.యు లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...



**హన్మకొండ మనవర్త ప్రతినిది (కోడెపాక శ్రీకాంత్ ) జూలై 24**

కె.యు క్యాంపస్ : బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఐటి దిగ్గజం కేటీఆర్ జన్మదినం సందర్భంగా నేడు కాకతీయ యూనివర్సిట అధ్యక్షులు బైరాపాక ప్రశాంత్, ఇన్చార్జి జెట్టి రాజేందర్ ఆధ్వర్యంలో మొదటి గేట్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీనియర్ బిఆర్ఎస్వి నాయకులు డా. పాలమకుల కొమురయ్య తో కలిసి కేక్ కట్ చేసి యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాంకేతిక రంగంలో ప్రపంచానికి దిక్సూచిగా నిలపడంలో కేటీఆర్ కృషి అనిర్వచనీయం అన్నారు. రేపటి తెలంగాణకు ఆయన విలువైన సేవలు చాలా ముఖ్యమని రాకేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, కందికొండ తిరుపతి, పిన్నింటి విజయ్ కుమార్, రత్నం అశోక్, పిట్టల కళ్యాణ్, పురుషోత్తం యాదవ్, మాజీ ఎంపిటిసి భూపతి రాజు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



**వేములవాడ, జూలై 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, నాయకులు కనికరపు రాకేష్,అన్నారం శ్రీనివాస్, గూడూరి మధు, పుల్కం రాజు వంగల శ్రీనివాస్ వస్తాడు కృష్ణ, తోట రాజు, పోతుగంటి వెంకన్న, నక్క సాయి, ఇన్నారం సాగర్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి, చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...



**మన వార్త మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ ఎమ్మార్వో ఆఫీస్ లో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఅర్ ప్రభుత్వంలో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థికంగా సహాయం చేయాలనే ఉ ద్దేశంతో కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టారని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అదనంగా ఒక తులం బంగారం కూడా కళ్యాణ లక్ష్మి పథకంలో ఇస్తామన్నారు, దానిని త్వరగా అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో విజయ కుమార్, కార్పొరేటర్లు విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, మీనా ఉపేందర్ రెడ్డి,నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, ఉపేందర్ రెడ్డి, డిల్లి పరమేశ్, శరణగిరి, జావిద్, అఫ్జల్, బషీర్,పవన్,రేవంత్, శోభన్, సరిత తదితరులున్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్..



**మన వార్త మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ పరిధిలోని మంగాపురం కాలనీ ఫేజ్ 2 లో నూతనంగా ఏర్పాటు చేసిన అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అందరూ ఐక్యతతో ఉండి వినియోగదారులకు చికన్ ను పేపర్ రేటుకు అందించాలన్నారు.శుచి శుభ్రత పాటించి నాణ్యత గల ఆహారాన్ని అందించాలని మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ,చెరుకు యాదవ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కొండల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సిరాజుద్దీన్, సుమన్ నాయక్, కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు బలవంత్ రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణ గౌడ్, నిమ్మ అశోక్ రెడ్డి, సంతోష్ రెడ్డి, చిట్టిబాబు, ఇసాక్, కేబుల్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పండుగలలో ప్రత్యేకత బోనాలు..



**–కేరళ స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు.**

**హుస్నాబాద్ జులై 24 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బుధవారం రోజున బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులందరూ శక్తిమాత మరియు పోతరాజు వేషధారణలో అందరిని అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రసిద్ధ సాంస్కృతి, వైవిధ్యం కలిగి ఉంటుందని పండుగల విషయానికొస్తే ఇది గొప్ప వైవిధ్యాన్ని కలిగి ఉంటుందని బోనాలు భారతదేశంలో అతి గొప్ప పండుగ ముఖ్యంగా ఈ బోనాల పండుగను భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో ఆషాడమాసంలో చాలా వైభవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు అందరూ బోనాలు చాలా అధిక సంఖ్యలో చేసుకుని వచ్చారని ఇక్కడి నుండి పోచమ్మ గుడికి వెళ్లి బోనాలు సమర్పించి మరియు ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లి ఎల్లమ్మ బోనాలు సమర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజులు చేసిన డ్యాన్సులు అందరని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్ కరెస్పాండెంట్ శైలేందర్, తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీ జె పి ఎంపీలు రాజీనామా చేయాలి..




**జమ్మికుంట, జూలై 24( మన వార్త ప్రతినిధి):** కేంద్ర బడ్జెట్ లో కరీంనగర్ జిల్లాకు నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, జిల్లా ప్రజలు కేంద్రాన్ని నిలదీయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.జమ్మికుంట పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడార.జిల్లా నుండి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ఉండి కూడా జిల్లాకు నిధులు రాబట్టడంలో బండి సంజయ్ పూర్తిగా విఫలమైనాడన్నారు. విభజన హామీల్లో భాగంగా ఉమ్మడి జిల్లాకు ట్రిబుల్ ఐటీ ఇవ్వాల్సి ఉండగా బడ్జెట్లో ఆ ఊసే ఎత్తలేదన్నారు. విభజన జరిగి పది సంవత్సరాలు దాటిన విభజన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేయడం తప్ప కరీంనగర్ జిల్లాకి బండి సంజయ్ చేసింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు.జిల్లాకు ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడం మూలంగా కార్మిక వర్గం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనా అని ప్రశ్నించారు. రైల్వే లైన్లకు నిధులు లేవు, కొత్త ప్రతిపాదనల వూసే లేదు, ఆలయాలకు నిధులు కేటాయించలేదన్నారు. పదేపదే దేవుళ్ళ గురించి మాట్లాడే బండి సంజయ్ దేవస్థానాలకు ఒక రూపాయి కూడా తీసుకురాకపోవడం సిగ్గుచేటు అన్నారు. వేతన జీవులకు, పెన్షనర్లకు మళ్లీ నిరాశ ఎదురైందని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచే విధంగా ఉందని, కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల కొనసాగింపే ఈ కేంద్ర బడ్జెట్ అని పేర్కొన్నారు. 48. 20 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ రెవెన్యూ లోటు 16 లక్షల కోట్లుగా చూపించడం ఆందోళనకరమన్నారు. రెవెన్యూ లోటును ఏ విధంగా భర్తీ చేస్తారో చెప్పలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలపై పెను భారాలు మోపడం ఖాయమన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 22 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయడానికి బడ్జెట్లో ప్రతిపాదనలు, కేటాయింపులు లేవన్నారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపకుండా, ఉపాధి కల్పన ఊసే లేకుండా బడ్జెట్ ఉందన్నారు. విద్యా వైద్య రంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా ప్రతి సంవత్సరం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తున్నారన్నారు. ఆహారం,వంట గ్యాస్, పెట్రోలియం, యూరియా వంటి వాటికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించిందన్నారు. ప్రజా పంపిణీకి 300 కోట్ల రూపాయలు కోత పెట్టారన్నారు. గ్యాస్ సబ్సిడీకి 300 కోట్లు, యూరియా ఎరువులకు 30 వేల కోట్లు తగ్గించారన్నారు. పంటల బీమాకు 400 కోట్లు,స్మార్ట్ సిటీలకు 3000 కోట్లు గత బడ్జెట్ కంటే తక్కువ చూపారన్నారు. అంగన్వాడీలకు 400 కోట్లు కోత పెట్టారని, మహిళా భద్రత పథకాలకు భారీ కోత విధించారని, 900 కోట్లు గత బడ్జెట్ కంటే తక్కువ చూపెట్టారని కేవలం 150 కోట్లు మాత్రమే కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంస్కృతిక పథకాలకు 30 కోట్లు పీఎం కిసాన్ ఉపాధి హామీ కి ఎలాంటి పెంపు లేదని గత గతంలో కేటాయించిన వాటినే కాపీ పేస్ట్ చేశారన్నారు. అభివృద్ధి నిరోధకులుగా ఉన్న తెలంగాణ బిజెపి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## మల్కాజిగిరి చౌరస్తాలో స్మితా సబర్వాల్ దిష్టి బొమ్మ దహనం...



**మన వార్త ప్రతినిధి అంతోని:**మల్కాజ్గిరి జిల్లాదివ్యాంగులకు రిజర్వేషన్స్ అవసరమా అని మాధ్యమాల్లో పెట్టిన పోస్టు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్.సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి స్మితా సబర్వాల్ సివిల్స్ లో వికలాంగులకు రిజర్వేషన్స్ అవసరమా వికలాంగుల మనోభావాలను దెబ్బతీసేలా వికలాంగులను కించపరిచే విధంగా తను పెట్టిన పోస్టు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆ పోస్టును ట్విట్టర్ నుండి తొలగించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ డిమాండ్ చేశారు.వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి ఎస్) ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో స్మితా సబర్వాల్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఆందోళనలు చేస్తున్నా తను క్షమాపణ చెప్పడం లేదు.ప్రభుత్వ ఉ ద్యోగంలో ఒక ఉన్నతమైన స్థానంలో ఉండి డా .బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ప్రతిఒక్కరికీ రిజర్వేషన్స్ ద్వారా అవకాశాలు ఉన్నాయని తెలిసి ఇలాంటి వాక్యాలు చేయడం సిగ్గు చెట్టు.కావున ఇప్పటికైనా స్పందించి వెంటనే క్షమాపణ చెప్పాలి లేదంటే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.అదే విధంగా వికలాంగుల చట్టం 2016 ప్రకారం పైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళ అధ్యక్షురాలు ఏర్పాలి.మంగమ్మ మాట్లాడుతూ స్మితా సబర్వాల్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు మహిళలు కూడా సిగ్గు పడుతున్నారు అని అన్నారు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ.కిరణ్ కూడా సంఘి భావం తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.లక్ష్మీ షేక్.షబానా వై.రాము జ్యోతి రమేష్ నాగలింగం బి.కృష్ణ ఎల్.సోను జి.నర్సింహ మధుసూదన్ రజిత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.దిష్టి బొమ్మ దహనం అనంతరం మల్కాజ్గిరి సీఐ శంకర్ పిర్యాదు చేయడం జరిగింది.

## కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి మొండి చెయ్యి#DLVI#జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 24( మన వార్త ప్రతినిధి )** కేంద్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగానికి మొండి చెయ్యి యు సి జి కి భారీగా తగ్గిన నిధులు గత బడ్జెట్లో ఇచ్చిన కేటాయింపుల ప్రస్తావన లేదు ఉన్నత విద్యను ప్రైవేటుపరం చేసి కార్పొరేట్కు ఊడిగం చేసేందుకే ఈ బడ్జెట్ 20 20 అమలు అంటూనే కనీసం ఎన్ ఈ పి ప్రస్తావించిన బడ్జెట్ కేటాయింపులు లేవు విద్యారంగానికి తీవ్ర మొండి చెయ్యి చూపించింది. దేశంలో విద్యాభివృద్ధి కోసం కనీసం కేటాయించాల్సిన నిధులను కేటాయించలేదుగత ఓటాన్ బడ్జెట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు , ఇప్పుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు కేవలం 0.1 మాత్రమే బడ్జెట్ ను పెంచారు. బడ్జెట్ మొత్తంలో పెరిగినట్లు ఉన్న గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ తగ్గింది గత మొత్తం బడ్జెట్ 45,03,638 కోట్ల నుండి 48,21,000 కోట్లకు పెరిగింది. అంటే 7 శాతం బడ్జెట్ పెరిగింది. కానీ విద్యారంగానికి తీవ్రంగా నిధులను తగ్గింపు చేశారు.గత ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ లో విద్యారంగానికి 1,12,899(2.5%) కోట్లు బడ్జెట్ కేటయింపులు చేసిన కేంద్రం లో నాడు బడ్జెట్ లో ప్రతిపాదించిన డిజిటల్ గ్రంథాలయం నిధులు, జాతీయ విద్యా మిషన్ నిధులు, ఏకలవ్య పాఠశాలలో టీచర్ పోస్టులు భర్తీ, 157 నర్సింగ్ కళాశాలలు,ఐటీఐ లకు బడ్జెట్ వంటి అంశాలను ప్రస్తావనే లేదు గత నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండా పేపర్ పైనే బడ్జెట్ ను చూపిస్తుంది.బడ్జెట్ ను సవరించి, విద్యా అభివృద్ధికి ప్రభుత్వ రంగంలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకొని నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ కోరుతుంది.

## అద్దె భవనాల్లో ఎస్సీ, బీసీ విద్యార్థుల చదువులు..!



**హుస్నాబాద్ జులై 24(మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే తీర్చాలని కోరుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూఎస్సీ,బీసీ హాస్టల్ కు స్వంత భవనం మంజూరు చేయాలని కోరుతూ బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని ఎస్సీ,బీసీ బాలుర హాస్టల్ ను బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు హాస్టల్ ను సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయగా, నాణ్యతలేని కూరలు, పెరుగు, అన్నం పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం, ఎస్సీ విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వహించగా, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పంథాలో వ్యవహారిస్తూ ఎస్సీ విద్యార్థుల పట్ల అలసత్వం వహిస్తుంది. హుస్నాబాద్ పట్టణం చుట్టూ వంద గ్రామాలకు చదువు కోసం కాని, ఇతరత్రా అవసరాలకు అనువైనా స్థలం, గతంలో ఎస్సీ, బీసీ హాస్టల్ లో వంద శాతం విద్యార్థుల సంఖ్య ఉండేది, కానీ టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎస్సీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో హాస్టల్ విద్యా గ్రామీణ నిరుపేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మిగిలిపోయింది. ఆరు గ్యారంటీలో ఇచ్చిన ప్రతి మండలంలో ఎస్సీ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని హామీ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాను ప్రశ్నించారు.

## కేంద్ర బడ్జెట్ పై పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ధ్వజం



**పటాన్ చెరువు , జూలై 24 ( మన వార్త):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో 2024-25 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం పట్ల పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారుఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో ఉన్న రెండు ఢిల్లీ పార్టీలకు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే బడ్జెట్ లో తెలంగాణా రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా అని అన్నారు ఇది కేంద్ర బడ్జెట్ లా లేదని కుర్చీని కాపాడుకునే బడ్జెట్ లా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి వారిని గెలిపిస్తే మేలు జరుగుతుందని,అలాగే కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది కాబట్టి వారిని గెలిపిస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు మొన్న జరిగిన ఎంపీ ఎన్నికలలో రెండు ఢిల్లీ పార్టీలకు చెరో 8 మంది ఎంపీలు చొప్పున 16 మంది ఎంపీలను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి 16రూపాయలు కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశారు.అయినా కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంపై ఇంత వివక్ష తగదన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులతో వినూత్న కార్యక్రమం



**మంచిర్యాల్ జూలై 24 (మన వార్త ప్రతినిధి)** ఈరోజు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో టోల్గేట్ వద్ద మందమర్రి ఎస్సై రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు, మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలు పాటించని వాహనదారులను గుర్తించి వారితో సామాజిక బాధ్యతగా, వాహనదారులకు ప్ల కార్డులతో ఇతర వాహనదారులకు అవగాహన వచ్చే విధంగా కార్యక్రమం నిర్వహించారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న సబ్ ట్రెజరీ అధికారి పి.బాలరాజు..



**వేములవాడ, జూలై 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ప్రస్తుతం వేములవాడ సబ్ ట్రెజరీ అధికారిగా పనిచేస్తున్న ఎత్యా శ్యాముద్దీన్ అజార్ బదిలీపై కరీంనగర్ జిల్లా ట్రెజరీ ఆఫీసుకు వెళ్లగా హుస్నాబాద్ సబ్ ట్రెజరీ అధికారిగా పనిచేసి బదిలీపై వేములవాడ సబ్ ట్రెజరీ అధికారిగా పి.బాలరాజు నియమితులు కావడంతో బుధవారం రోజున వేములవాడ రాజన్నను దర్శించుకున్న అనంతరం స్వామివారి నాగిరెడ్డి మండపంలో వేదమూర్తులైన బ్రహ్మణోత్తములు ఆశీర్వదించారు. అనంతరం సబ్ ట్రెజరీ కార్యాలయంలో విధుల్లో చేరారు. వీరివెంట మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మధు మహేష్, వేములవాడ సబ్ ట్రెజరీ కార్యాలయం సిబ్బంది ఏ. సాయికుమార్, సీనియర్ అసిస్టెంటు, కె.రాకేష్ జూనియర్ అసిస్టెంటు, దుబ్బాక, చేరియల్ సబ్ ట్రెజరీ అధికారులు ఉన్నారు.

## ఆ ఫ్యాన్సీ నెంబర్ల కోసం లక్షలు...




ప్రజల్లో ఫ్యాన్సీ నెంబర్లకు ఉండే క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అచ్చొచ్చే నెంబర్ అనో, న్యూమరాలజీ ప్రకారమో తమకు నచ్చిన నెంబర్‌ను ఎంచుకోవాలని ఆశపడుతుంటారు.అందరిలో ప్రత్యేకంగా నిలవాలని కోరుకుంటారు. ఇందుకోసం ఎంత ఖర్చు అయినా పర్లేదని భావిస్తుంటారు. అలాంటి వారి కోసమే రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీఏ) వేలంపాట నిర్వహిస్తుందని తెలిసిందే.ఇందులో భాగంగానే పలు ఫ్యాన్సీ నెంబర్లను ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తుంటారు. తాజాగా జరిగిన వేలంలో అత్యధిక ధరకు ఫ్యాన్సీ నెంబర్లను సొంతం చేసుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లోని రవాణా కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో ఫ్యాన్సీ నెంబర్లను భారీ మొత్తానికి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాట ద్వారా ప్రభుత్వానికి ఏకంగా రూ. 51,17,514 సమకూరడం గమనార్హం. దీనిబట్టే ఫ్యాన్సీ నెంబర్లకు ఉన్న క్రేజ్ ఎలాంటిదో అర్థమవుతోంది.ఈ వేలంపాటలో భాగంగా టీజీ 09 %ూా% 9999 నెంబర్‌ను ఏకంగా రూ. 19,51,111కి సొంతం చేసుకున్నారు. హానర్స్ డెవపలర్స్ అనే సంస్థ ఈ నెంబర్‌ను సొంతం చసుకుంది. ఇక కొత్త ప్రారంభమైన టీజీ 09 E#0001 నెంబర్‌ను ఎన్‌జీ మైంజ్ ఫ్రేమ్ అనే సంస్థ రూ. 8.25 లక్షలకు దక్కించుకుంది. అలాగే WJ#3<#E 0009 నెంబర్‌ను రూ 6,66,666కి,#WJ 09#E#0006 నెంబర్‌ని రూ 2,91,166కి, టిజి 09 బి 0005 రూ. 2,50,149 అలాగే టిజి 09 బి 0019 నెంబర్‌ని రూ. 1,30,000 దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు.


## లింబాద్రి గుట్టకు వనభోజనాలకు తరలివెళ్లిన వేములవాడ సెల్ పాయింట్ యూనియన్ సభ్యులు



**-కొబ్బరికాయ కొట్టి విహారయాత్ర బస్సును ప్రారంభించిన యూనియన్ అధ్యక్షులు చౌటపల్లి వెంకటేష్**

**వేములవాడ జూలై 24 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ పట్టణ సెల్ పాయింట్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ జిల్లాలోని లింబాద్రి గుట్టకు ఆషాడ మాస వనభోజనాల కార్యక్రమంలో భాగంగా బస్సులో దాదాపు 40 మంది విహారయాత్రగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు చౌటపల్లి వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని యూనియన్ యజమానులందరం కలిసి ఆషాడ మాసంలో ఎంతో విశిష్టత గల లింబాద్రి గుట్టపై పచ్చదనాన్ని పరుచుకున్నటువంటి ప్రకృతిని, పారేటి జలపాతాలను ఆస్వాదించడానికి కలిసికట్టుగా బస్సులో తరలి వెళ్తున్నట్లు తెలిపారు. పచ్చటి ప్రకృతి అందాల మధ్య చక్కటి వనభోజనాలు చేసి తిరిగి వేములవాడకు రానున్నట్లు వివరించారు. ఎప్పుడు ఒత్తిడిగా ఉండే యూనియన్ సభ్యులు మానసిక ప్రశాంతతను పొందడానికే పచ్చటి చెట్లు, కొండల ప్రాంతం అయినటువంటి లింబాద్రిగుట్టపై వనభోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని యజమానులు, రాజస్థాన్ మార్వాడి షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న మున్సిపల్ సిబ్బందికి ఘన సన్మానం..



**జమ్మికుంట, జూలై 24( మన వార్త ప్రతినిధి):** బదిలీపై వెళ్తున్న మున్సిపల్ సిబ్బందిని కమిషనర్,చైర్మెన్ ఘనంగా సన్మానించారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బదిలీలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న మున్సిపల్ మేనేజర్ భూపాలరెడ్డి హుజురాబాద్ మున్సిపాలిటీకి బదిలీ కాగా, సిరిసిల్ల మున్సిపాలిటీలో మున్సిపల్ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న రాజిరెడ్డి జమ్మికుంట మేనేజర్ గా మున్సిపాలిటీకి బదిలీ కాగా, వారితో పాటు బదిలీ అయిన




అకౌంటెంట్ విమల, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్, భవర్ సింగ్, బిల్ కలెక్టర్ పాతకాల సంపత్, రామగిరి బాలా గంగాధర్ తిలక్ లు బదిలీ కాగా ఘనంగా సన్మానించారు. బదిలీల్లో జమ్మికుంట మున్సిపాలిటీకి వచ్చిన వారిని మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు , మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ సార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యమంలో ఏఈ వరుణ్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి, హెల్త్ అసిస్టెంట్ మహేష్ లతో పాటు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సెకండ్ ఫేస్ పై కీలక నిర్ణయం...




కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కొటిగా నెరవేరుస్తోంది. ఒకేసారి రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన విధంగానే కసరత్తు చేస్తోంది.మొదటి విడత విడుదల చేసిన సర్కార్.. ఇప్పుడు రెండో విడత జాబిత విడుదలకు సిద్ధమైంది. జులై 18న రూ. లక్షల వరకు రుణమాఫీ చేసిన సర్కార్..ఈ నెలాఖరులోకా రూ. 1.50లక్షల రుణాలు ఉన్న రైతులు ఖాతాల్లోకి వడ్డీతో సహా జమ చేయనుంది. ఆగస్టు 15వ తేదీలోగా రూ. 2లక్షల రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లోకి డబ్బులను జమ చేయనుంది.అటు లక్షలోపు లోన్ తీసుకున్న రైతులకు చాలా మందికి మాఫీ కాలేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వీటికి అధికారులు పలు రకాల కారణాలు చెబుతున్నారు. రేషన్కార్డులో ఎంత మంది రుణం తీసుకున్నా ఒక్కరికి మాత్రమే మాఫీ అవుతుందని కొన్ని జిల్లాలోని అధికారులు రైతులకు చెబుతుంటే.. కుటుంబంలో ఎంత మంది రుణం తీసుకున్నా వడ్డీతో సహ కలిపి రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ ఉంటుందని.. వీటిపై త్వరలోనే క్లారిటీ ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దీనిపై ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని మంత్రి సూచించారు.ఇక లక్షలోపు రుణం తీసుకున్నవారికి వడ్డీతో కలిపి లక్ష క్రాస్ అయినవారికి మాఫీ కాలేదు. వారికి రెండో విడతలో మాఫీ అవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే రెండో విడత జాబితా ఎప్పుడు వస్తుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నరు. మొదట విడత డబ్బులు అకౌంట్లో జమ అయ్యేవరకే రెండో జాబితాను ఫైనల్ చేసి ప్రభుత్వానికి, బ్యాంకులకు పంపించే పనిలో నిమగ్నమయ్యారు.

## సిరిసిల్ల గిరిజన బిడ్డ ఐఐటీకి వెళ్లేలా ప్రభుత్వం సహాయం...



**- పేద విద్యార్థిని బాదావత్ మధులతకు ప్రజా ప్రభుత్వం సాయం.**

**- ముఖ్యమంత్రి ఆదేశాలతో చెక్కు అందజేసిన గిరిజన శాఖ అధికారులు.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 25, (మనవార్త)**జేఈఈలో ర్యాంకు ద్వారా పాట్నా ఐఐటీలో సీటు సాధించి,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గోనేనాయక్ తండాకు చెందిన విద్యార్థిని బాదావత్ మధులతకు ప్రజాప్రభుత్వం అండగా నిలిచింది. 'ఐఐటీకి వెళ్లలేక.. మేకల కాపరిగా' అనే శీర్షికతో వార్తాపత్రికల్లో వచ్చిన కథనంపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పేదింటి చదువుల తల్లికి తక్షణమే సహాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు గిరిజన శాఖ అధికారులు విద్యార్థిని మధులత వివరాలు తెలుసుకొని మాట్లాడి, వారి కుటుంబాన్ని బుధవారం హైదరాబాద్ కు తీసుకువచ్చారు. సచివాలయంలో గిరిజన శాఖ కార్యదర్శి శరత్ ద్వారా విద్యార్థిని మధులతకు రూ 1,51,831 చెక్కును అందజేశారు. విద్యార్థిని కోరిక మేరకు హైఎండ్ కంప్యూటర్ కొనుగోలు కోసం ఇప్పుడిచ్చిన రూ.70వేలకు అదనంగా మరో రూ.30వేలు కూడా ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని అధికారులు భరోసా ఇచ్చారు. ఆర్థిక పరిస్థితి కారణంగా ఇక చదువుకోలేనేమో అని ఆందోళన చెందుతోన్న సమయంలో స్వయంగా ముఖ్యమంత్రి మీడియా ద్వారా సమస్యను తెలుసుకొని మానవత్వంతో స్పందించినందుకు సంతోషంగా ఉందని విద్యార్థిని మధులత అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని సీఎం కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్షియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ట్రైకార్) ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, గిరిజన శాఖ అధికారులు పాల్గొన్నారు.